క్లుప్తంగా

కరిమాణిక్యస్వామి హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న టీటీడీ అధికారులు

నాయుడుపేటటౌన్: తుమ్మూరులోని కరిమాణి క్యస్వామి ఆలయ హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం టీటీడీ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం లెక్కించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీలలో రూ.75,027 నగదు వచ్చినట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్లు హరిరెడ్డి, సుధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఏఈఓ రవికుమార్ రెడ్డి, విజిలెన్స్ అధికారి ఎం జయరావ్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆట పాటలతో విద్యనందించాలి



తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

దక్కిలి: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కల్పలత పేర్కొన్నారు. మండలంలోని డీవడ్డిపల్లె పంచాయతీలోని రామచంద్రాపురం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం జనభాగీదారీ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు తల్లిదండ్రలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను వివిధ కార్యక్రమాలు ద్వారా వెలికితీయాలని చెప్పారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రలకు అసైన్‌మెంట్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వేపమాను చెంచమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త చెంచుకళ పాల్గొన్నారు.

పక్కాగా నిర్వహించాలి



తల్లులకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సుజన

ఓజిలి: అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాల ఆవశ్యకతపై అవగాహన పెంపొందించడానికి ఏర్పాటు చేసిన జనభాగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్ సుజన అన్నారు. ఓజిలి బీసీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు తల్లిదండ్రులకు జనభాగీదారీ కార్యక్రమంపై సోమవారం అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, అధికారులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, కలుపుకుని ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శ్యామల, విజయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలకు ఆధునిక హంగులు



ప్రారంభోత్సవంలో పాల్గొన్న దొంతు శారద

తడ: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో గ్రంథాలయాలకు ఆధునిక హంగులు సమకూరుతున్నాయని నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద అన్నారు. వేనాడులో 2017లో మూతబడిన గ్రంథాలయాన్ని ఆధునిక హంగులతో అభివృద్ధి చేసి, సోమవారం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా ఎక్కువ విజ్ఞానాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కుమార్‌రాజా, లైబ్రేరియన్‌లు నాగేంద్ర, కళ్యాణి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత



సమస్యలను వింటున్న తహసీల్దార్

సైదాపురం: జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాల్లో వచ్చే సమస్యలను పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తహసీల్దార్ ఎన్ శ్రీనివాసులు తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమక్షంలో సోమవారం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఏఈలు శేషాద్రి, భాస్కర్, ఏఓ శివ కుమార్, ఏఓ హైమావతి, ఎంఈఓ దయాకర్, ఏపీఎం రాధ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు



వెంకటగిరి: విద్యాకానుక కిట్లు అందజేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎస్ బాలయ్య

కోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎంపీపీ దాసరి అంజమ్మ అన్నారు. కోట జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడేలా రూపుదిద్దుకున్నాయన్నారు. ఎంఈఓ సునీల్ మాట్లాడుతూ మండలంలో 6,047 మందికి జగనన్న విద్యాకానుక కిట్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భవానీ, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, హెచ్‌ఎం సురేంద్రబాబు పాల్గొన్నారు.

విద్యారంగానికి పెద్దపీట

ఓజిలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని ఎంఈఓ శైలజ అన్నారు. ఓజిలి ఏడబ్ల్యూ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు జగనన్న విద్యాకానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఓజిలి నారాయణ, ఉపాధ్యాయులు రవికుమారి, విద్యాకమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ

దొరవారిసత్రం: మండలంలోని 66 ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన బూట్లు, సాక్స్‌లు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బెల్టు, యూనిఫామ్ అందజేసినట్లు ఎంఈఓ మస్తానయ్య తెలియజేశారు.

కలువాయిలో..

కలువాయి: మండలంలోని బద్దెవోలు న్యూకాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో 151 మంది విద్యార్థులకు సర్పంచ్ దాసరి వెంకటలక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు దూళ్ల ఆదెమ్మ, పీసీ చైర్ పర్సన్ గోగుల మహాలక్ష్మి విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వల్లూరు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సీఆర్‌పీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాల్లో వెలుగులు

సైదాపురం: విద్యార్థుల జీవితాల్లో వెలుగు ప్రసాదించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మన మంతా రుణపడి ఉంటామని సర్పంచ్ వెందోటి శారద అన్నారు. సైదాపురం ఉన్నత పాఠశాలలో సోమవారం పీసీ చైర్మన్ మల్లారపు నీరజ అధ్యక్షతన విద్యార్థులకు కిట్లు అందజేశారు. ఎంఈఓ దయాకర్, ఎల్ నరసింహప్రసాద్, పీడీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ప్రజా ప్రతినిధులు జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులు పంపిణీ చేశారు. వగరలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు దారా కోటేశ్వరరావు చేతుల మీదుగా కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో చింతవరం ఎంపీటీసీ సభ్యురాలు పాలూరు మాధవి, హెచ్‌ఎంలు మరుదవతి, శివసుబ్రహ్మణ్యం, జక్కంరెడ్డి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

తడలో..

తడ: మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్‌ఎంలు, స్థానిక ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు.

నాయుడుపేటలో..

నాయుడుపేట: మండలంలోని పూడేరు ఉన్నత పాఠశాలలో ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లును పంపిణీ చేశారు. అలాగే జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బాణాల మునిరత్నం, కౌన్సిలర్ దార రవి చేతులు మీదుగా కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా పనిచేస్తున్నారని చెప్పారు.

ఇక బడికి వెళ్లడం వేడుక

వెంకటగిరి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు బడివెళ్లడమే వేడుకగా భావిస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ శేతురాశి బాలయ్య తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్‌లో సోమవారం జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల ప్రిన్స్‌పల్ తులసిజ్యోతి పాల్గొన్నారు. అలాగే ఖార్ధానా పాఠశాలలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, ధర్మాపురం ప్రాథమిక పాఠశాల, పుల్లయ్య మెమోరియల్ ప్రాథమిక పాఠశాలల్లో ఆ వార్డు కౌన్సిలర్ ఏ శంకరయ్య ఆధ్వర్యంలో జగనన్న విద్యాకానుక కిట్లును పంపిణీ చేశారు.

వాకాడులో..

వాకాడు: మండలంలోని బాలిరెడ్డిపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సొసైటీ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి, ఎంఈఓ బాబు, వాకాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉప సర్పంచి పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు విద్యాకానుక కిట్లు అందజేశారు. హెచ్‌ఎం ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



ఓజిలి: కిట్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ శైలజ



దొరవారిసత్రం: కిట్లతో విద్యార్థులు, టీచర్లు



కలువాయి: కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



వాకాడు: జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కోటలో విద్యాకానుక కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దాసరి అంజమ్మ



నాయుడుపేట: జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కిట్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్



తడకంద్రిగలో కిట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



చిల్లకూరు: వరగలిలో కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

నాయుడుపేటటౌన్: పుదూరు సచివాలయం పరిధిలోని అత్తలపాళెం, మిట్ట కండ్రిగ, గొర్రపల్లెగుంట గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్ సీపీ రూరల్ సచివాలయల కన్వీనర్ ఒట్టురు కిషోర్ యాదవ్ తెలిపారు. వివిధ శాఖ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

బిల్లుల చెల్లింపు

దొరవారిసత్రం: మండలంలో ఉపాధి హామీ పథకం పనులకు మూడేళ్లుగా ఉన్న బిల్లు బకాయిలు పూర్తి స్థాయిలో సోమవారం నాటికి చెల్లించామని ఎంపీడీఓ సింగయ్య తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, సచివాలయం భవనాల నిర్మాణం వంటి పనులకు చెందిన బకాయిలు రూ.17లక్షలు కాంట్రాక్టర్లు పూర్తి స్థాయిలో చెల్లించామన్నారు.

రోటరీ సేవలు విస్తృతమే లక్ష్యం

గూడూరు: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవలను మరింత విస్తృతం చేయాలన్ని లక్ష్యంతోనే బొమ్మిరెడ్డి రోటరీ కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని ఆ క్లబ్ ఫాస్ట్ గవర్నర్, దాత బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. సొసైటీ కాలనీలోని అల్లూరు ఆదిశేషారెడ్డి రోటరీ భవన్‌లో బొమ్మిరెడ్డి రోటరీ కన్వెన్షన్ సెంటర్‌ను సోమవారం ప్రారంభించారు. నిర్మాణ కమిటీ చైర్మన్ మునిగిరీష్, సీనియర్ రొటేరియన్‌లు దశరథరామిరెడ్డి, బీ శివకుమార్‌రెడ్డి, ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి, సభ్యులు స్నేహలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొహిలేరమ్మతల్లి వార్షికోత్సవం



పట్టువస్త్రాలు తీసుకువెళుతున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి మండలంలోని జయంపులో మొహిలేరమ్మతల్లి ఆలయ మొదటి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి ఈ సందర్భంగా మొహిలేరమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు.

పారదర్శకంగా పథకాలు అమలు



వెంకటగిరి మూడో వార్డులో స్థానికులతో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఆయన స్థానిక మూడో వార్డులోని బొప్పాపురం, సాలెకాలనీ ప్రాంతాల్లో ఆయా కౌన్సిలర్‌లు, మున్సిపల్, సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని పట్టణంలోని మూడో వార్డు బొప్పాపురం, సాలెకాలనీల్లోని ప్రజలను ఆరా తీశారు. ఇంటింటికీ వెళ్లి పలకరించి, లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు పి ప్రభావతి, ఎంఏ నారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్ వహీదా, మైనారిటీ విభాగం నాయకుడు యస్దానీబాషా, నేతలు వలికల కృష్ణయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి..సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

వెంకటగిరిరూరల్: దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం ఒక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పాళెంకోట సచివాలయం పరిధిలోని లాలాపేట, మొక్కలపాడు, పాళెంకోట గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డికి గడప గడపలోఅపూర్వ స్వాగతం పలికారు. ఆయన లబ్ధిదారులకు వారు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి, బుక్‌లెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, సర్పంచ్ మాదా స్వర్ణ, వేణుగోపాల రెడ్డి, సుమతి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొండూరు వెంకటరత్నంరాజు, భాస్కర్, కాల్తీరెడ్డి శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ములవాయిల వెంకటేశ్వర్లు, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, నాయకులు సుదర్శనంరెడ్డి, బయ్యారెడ్డి, గిరియాదవ్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

అభివృద్ధే పాలన కొనసాగింపునకు పునాది

పెళ్లకూరు: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధే జగన్ సుపరిపాలన కొనసాగింపుకు పునాది అని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్రకార్యదర్శి చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పెళ్లకూరులో విలేకర్లతో మాట్లాడారు. నాలుగేళ్ల కిందట కొందరు టీడీపీ నాయకులు తమ అవసరాల నిమిత్తం వైఎస్సార్ సీపీ చెంతకు చేరి, పబ్బం గడుపుకున్నారన్నారు. వాపు ను చూసి బలుపు అనుకుంటూ పగటి కలల ధోరణితో తిరిగి టీడీపీలోకి వెళుతున్న వారంతా త్వరలోనే మళ్లీ వైఎస్సార్ సీపీకి చేరుకోవాల్సిందేనన్నారు. కొందరు బీజేపీ నేతలు రాష్ట్రాభివృద్ధిని ఓర్వలేక జగన్ సర్కార్‌ను విమర్శించడం మంచిది కాదన్నారు. నాయకులు వెంకటేశ్వర్లురెడ్డి, భక్తవత్సలం, గోపీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పక్కాగా సామాజిక తనిఖీ



సమావేశంలో పాల్గొన్న అధికారులు

దక్కిలి: మండలంలో 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనుల తనిఖీని పక్కాగా నిర్వహిస్తామని ఎస్సార్పీ నాగరాజు తెలిపారు. ఉపాధి హామీ కార్యాలయంలో సోమవారం సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఉపాధిహామీ పథకం కింద పంచాయతీరాజ్ శాఖలో రూ.95.56 లక్షలు, ఆర్‌డబ్ల్యూఎస్ రూ.61.59 లక్షలు, సర్వశిక్షా అభియాన్ ద్వారా రూ.6లక్షలు, ఇరిగేషన్ శాఖ ద్వారా రూ.33 లక్షలు విలువైన పనులు చేపట్టిన ట్లు తెలిపారు. ఈ పనులను మంగళవారం నుంచి ఆయా పంచాయతీల్లో డీఆర్పీలు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలిస్తారని తెలిపారు. ఇందుకోసం 10 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎంపీడీఓ ప్రసన్నకుమారి, పీఆర్ ఏఈఈ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ నాగరాజు, ఏపీఓ లక్ష్మీ నారాయణ, ఈసీ దామోదర్‌రాజు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా విగ్రహ ప్రతిష్ట



రాపూరు: సీతారాముల కల్యాణంలో పాల్గొన్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి దంపతులు

సైదాపురం: మండలంలోని పాలూరు రాజుపాళెంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సీతారాముల వారి దేవస్థానంలో సీతారామచంద్రస్వామి, లక్ష్మణ, అంజనేయస్వామి నూతన విగ్రహాల ప్రతిష్ట, మహా కుంభాభిషేక ఉత్సవాల్లో భాగంగా నేత్రపర్వంగా నూతన విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, భక్తుల జయజయ ధ్వానాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు అన్నదానం చేశారు.

వేపినాపిలో..

రాపూరు: మండలంలోని వేపినాపి గ్రామంలో పాపకన్ను సోదరుల ఆధ్వర్యంలో నిర్మించిన కోదండరామస్వామి ఆలయంలో సోమవారం సీతారామ లక్ష్మణహనుమంత విగ్రహాప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతిపూజ, కలశస్థాపన, మహాపూర్ణాహుతి, విగ్రహాల ప్రతిష్ట తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి దంపతులు, సీఈసీ సభ్యులు పాపకన్ను రాజశేఖర్‌రెడ్డి, పాపకన్ను, మేకపాటి కుటుంబ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పీ మధుసూదన్‌రెడ్డి, పీ దయాకర్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పీ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.



సైదాపురం: హోమాలు చేస్తున్న అర్చకులు

అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

రాపూరులోని వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో సోమవారం అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు గణపతిపూజ, పుణ్యాహవచనం, అఖండ దీపస్థాపన, అంకురార్పణ, కలశ స్థాపన, జలాధివాసం, క్షీరాధీవాసం, ప్రధాన కలశహోమం, యంత్ర పతిష్ట, మహాపూర్ణాహుతి, శాంతికల్యాణం, కుంభాభిషేకం, అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు నాగరాజ స్వామి తెలిపారు.

పక్కాగా భూ కేటాయింపు

వెంకటగిరి: పట్టణంలోని రైల్వేస్టేషన్‌రోడ్డు కోళ్లఫారమ్ సెంటర్‌లో శ్రీరామమందిర నిర్మాణానికి ప్రభుత్వ పరంగా పక్కాగా భూ కేటాయింపు చేసి, ఆలయ నిర్మాణ పనులకు అనుమతి మంజూరు చేస్తామని గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం రామమందిర నిర్మాణ భూమిపూజ కార్యక్రమం నేపథ్యంలో ఆ ప్రాంతంలోని రెండు వర్గాల మధ్య నెలకొన్న భేదాభిప్రాయాల నేపథ్యంలో ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాన్ని పరిశీలంచిన ఆర్డీఓ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హిందూవుల మనోభావాలను దెబ్బతినకుండా అందరికీ ఆమోదయోగంగా భవిష్యత్‌లో శాంతిభద్రతలతకు విఘాతం కలగకుండా ఎంత విస్తీర్ణం కేటాయించాలో అధ్యయనం చేసి ప్రభుత్వం భూమిని సబ్‌డివిజన్ చేసి పట్టా మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరాజు, ఎస్‌ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




వివాదాస్పద స్థలంలో బందోబస్తు నిర్వహిస్తున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

పాకపూడి, గొట్టికాడులో నేడు గడప గడపకు మన ప్రభుత్వం

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి మండలంలోని పాకపూడి, గొట్టికాడు పంచాయతీల్లో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రవీంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వేడుకగా సాంస్కృతిక కార్యక్రమాలు



గాయకుడితో కలిసి నృత్యం చేస్తున్న యాంకర్ సురాగ్

సూళ్లూరుపేట రూరల్: చెంగాళమ్మ తిరునాళ్లలో భాగంగా సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు. జీ తెలుగు సరిగమప బృందం సినీ ప్లేబ్యాక్ సింగర్లు గీతా మాధురి, ఎస్ఎస్‌వీ ప్రజ్ఞవాగ్దేవి, జేపీల ఆలపించిన గీతాలు అందరినీ అలరించాయి. జబర్దస్త్ రైజింగ్ రాజు బృందం కామెడీ ఆకట్టుకుంది. సత్యం మాస్టర్ బృందం డ్యాన్స్ ఎంతాగానే ఆనందం ఇచ్చింది. సినీ యాంకర్లు నందిని, సురాగ్ మాటలు అందరిని ఆకట్టుకున్నాయి.



పాటలు పాడుతున్న జీ తెలుగు సరిగమప బృందం సింగర్ గీతామాధురి



బంతిలో డ్యాన్స్ చేస్తున్న కళాకారులు